క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

రణస్థలం: మండలంలోని పిషిణి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నేపథ్యంలో బుధవారం ఉదయం 8 నుంచి సాయెంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పైడిభీమవరం విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస సాహు ఒక ప్రకటనలో తెలిపారు. కోష్ట, వల్లభరావుపేట, వెంకటరావుపేట, పల్లిపేట, పైడిపేట, పతివాడపాలెం, పిషిణి, నెలివాడ, చిల్లపేటరాజాం గ్రామాలతో పాటు పిషిణి పరిధిలో ఉన్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

భద్రమ్మ తల్లికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో భద్రమ్మతల్లి

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని భద్రమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవకుల ఆధ్వర్యంలో భక్తులు ముర్రాట్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో ముచ్చింతల్ జీయర్ స్వామీజీ


త్రిదండి స్వామీజీకి జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ముచ్చింతల్ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు ఇప్పిలి క్షేమేంద్ర శర్మ, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు స్వామీజీకి సంప్రదాయ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. వేదాశీర్వచనాన్ని, తీర్థప్రసాదాలను అందజేసారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బి.ఎస్. చక్రవర్తి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రణస్థలం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన రణస్థలం మండలం నారువ గ్రామానికి చెందిన కంబపు వెంకటరెడ్డి (45) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జె.ఆర్.పురం పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 2న ఎస్‌జీఆర్‌పురం కూడలిలో మెంటాడ, నారువ గ్రామాలకు చెందిన రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టాయి. ఈ ఘటనలో వెంకటరెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో శ్రీకాకుళంలోని ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం విశాఖ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుడు కంబపు రామారావు ఫిర్యాదు మేరకు మంగళవారం జె.ఆర్.పురం ఏఎస్సై పి.సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

అనాథ విద్యార్థులకు పరీక్ష కిట్ల వితరణ


పరీక్ష కిట్లతో విద్యార్థులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నిరుపేదలు, అనాథలను ఆదుకోవడమే లక్ష్యమని ది ఫ్యూఫ్రెండ్స్ ఆఫ్ ది ఇయర్ వలంటీర్ ఆర్గనైజేషన్ సంస్థ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ అన్నారు. సంస్థ 26వ వార్షికోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉన్న శాంతా అనురాగ నిలయంలో అనాథలు, పేద విద్యార్థులకు పరీక్ష సామగ్రి కిట్లు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డాక్టర్ బగ్గాం విసీలాభాయ్ పట్నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంచు ఆనందరావు, జి.ఆర్.జి. నాయుడు, బురిడి గౌరీ శంకరరావు, నారం నాయుడు, జోగారావు, సురేష్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు


ఆక్రమణలు పరిశీలిస్తున్న కమిషనర్ తమీమ్ అన్సారియా

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగర పరిధిలోని పీఎన్‌కాలనీ 8వ లైన్‌లో సీసీ కాలువ నిర్మాణానికి కమిషనర్ తమీమ్ అన్సారియా, ఎంఈ సుగుణాకరరావు మంగళవారం స్థల పరిశీలన చేశారు. 10వ లైన్‌లో రోడ్డు పక్కన రిజర్వు స్థలాల్ని ఆక్రమించినట్లు మున్సిపల్ రికార్డుల్లో ఉండటంతో వెంటనే ఆక్రమణలు తొలగించాలని టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి, ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు జేసీబీ సాయంతో ఆక్రమణలు తొలగించే ప్రయత్నం చేయగా స్థానికులు అడ్డుపడ్డారు. దీంతో ఎస్పీకి కమిషనర్ ఫోన్ చేసి పోలీసులను రప్పించారు. వారి సమక్షంలో ఆక్రమణలు తొలగించి కాలువ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు రమణమూర్తి, వరహాలనాయుడు, టీపీఓ ఉమామహేశ్వరరావు, డీఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు

ప్రయాణ కష్టాలకు చెక్

- పెనసాం–నిమ్మలవలస వంతెన ప్రారంభం
- రెండు జిల్లాల ప్రజలకు తీరిన ఇబ్బందులు
- ఆనందంలో ప్రయాణికులు
- గాలికొదిలేసిన గత ప్రభుత్వం



పూర్తయిన వంతెన నిర్మాణం



గత ప్రభుత్వ హయాంలో గెడ్డలో ప్రయాణం(ఫైల్)

ఇదికదా.. అభివృద్ధి

జి.సిగడాం: వంతెన నిర్మాణం చేపట్టాలని గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక సమస్యకు పరిష్కారం లభించింది. స్థానిక నేతల చొరవ, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితో వంతెన నిర్మాణం ప్రారంభమైంది. గతంలో నిమ్మలవలస, చీపురుపల్లి, తెర్లాం, దేవరపాదిలాం, పెనసాం, వెంకటాపురం, లావేరు, రణస్థలం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించాలంటే నిమ్మలవలస వద్ద గెడ్డలో దిగాల్సి వచ్చేది. వర్షాకాలంలో గెడ్డ ఉద్ధృతంగా ప్రవహించినప్పుడు పొందూరు, చిలకపాలెం మీదుగా సుదూరం ప్రయాణించే వారు. ఈ నేపథ్యంలో నిమ్మవలస గెడ్డపై వంతెన నిర్మించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, ఎస్.భీమవరం సర్పంచ్ తొత్తడి రామారావు, ఎంపీటీసీ సభ్యులు కుదెరెళ్ల గోవిందరావు, కొంతమంది కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి నిమ్మవలస, పెనసాం గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి రూ.3 కోట్ల 5 లక్షల మంజూరు చేయించారు. పనులు సైతం సకాలంలో పూర్తి చేసి 2022 ఫిబ్రవరి 12న ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వంతెన ప్రారంభం



వంతెన నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశాం. గతంలో గెడ్డలో నుంచి వాహనాలు వెళ్లాలంటే నరకయాతన పడేవారు. ఇప్పుడా ఇబ్బందులు లేవు.

– మీసాల వెంకటరమణ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు, జి.సిగడాం

కష్టాలు తీరాయి..



నిమ్మలవలస వంతెన పనులు పూర్తి కావడంతో ప్రయాణికుల కష్టాలు తొలగిపోయాయి. ఎమ్మెల్యే కిరణ్ కృషితో శరవేగంతో వంతెన పనులు పూర్తి చేయడంతో అవస్థలు తప్పాయి.

– తొత్తడి రామారావు, సర్పంచ్, సేతు భీమవరం

మెరుగైన రవాణా..



రెండు జిల్లాల అనుసంధానంగా ఉన్న నిమ్మలవలస గెడ్డ వంతెన లేకపోవడంతో విజయనగరం, శ్రీకాకుళం ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రజలకు మెరుగైన రవాణా కల్పించేందుకు నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మించాం.

– గొర్లె కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే, ఎచ్చెర్ల

అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు


పట్టాలు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్ : కుల, మత, రాజకీయ వర్గ విభేదాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో పాత్రునివలస గ్రామానికి చెందిన 46 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అర్హులైన పేదలు ఇళ్లు కట్టుకునేందుకు పీఎంఈవై పథకం ద్వారా రూ.1,80,000 కూడా ఈ ప్రభుత్వం ద్వారానే మంజూరవుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలన్న దృక్పథంతో ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో శ్రీకాకుళం నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దొంగ హామీలతో ముందుకు వస్తోందని, వారి మాటలను ఎవ్వరూ నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు శ్రీధర్, బాణాల గాంధీ, కంచు వసంత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి


శిక్షణ పొందిన అధ్యాపకులతో ప్రిన్సిపాల్ సురేఖ, రిసోర్స్‌పర్సన్లు

శ్రీకాకుళం న్యూకాలనీ : విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించాలని, సృజనాత్మకతను వెలికితీసేలా ఉపాన్యాసకులు కృషి చేయాలని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అన్నారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఎస్‌ఆర్సీ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న బోటనీ, మైక్రోబయాలజీ అధ్యాపకులకు ఐదు రోజులపాటు నిర్వహించిన టీఓటీ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. జాతీయ విద్యా విధానంలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్టులకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు ఎస్.రుద్రమరాణి, యు.ఫణికుమారి, ఎస్‌ఆర్‌సీ కో–ఆర్డినేటర్ బి.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, ఎం.ప్రదీప్, అధ్యాపకులు హాజరయ్యారు.

సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో పాల్గొన్న బాలకృష్ణ, అధికారులు

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని పలు పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీపీ అమ్మాజమ్మ, జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, ఎంపీడీఓ ఎస్.కొండలరావు, సూపరింటెండెంట్ సునీత, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక అంశాలపై శిక్షణ


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఎచ్చెర్ల క్యాంపస్ : ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో బోర్డాఫ్ కమ్యూనిటీ డైరెక్టర్ ట్రాట్ ఎడ్యుకేషన్ ద్వారా యూనిసెఫ్ సంస్థ అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమం విజయనగరం లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఫిబ్రవరి 29 నుంచి ఈ నెల 2 వరకు జరిగిన ఈ శిక్షణలో ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్ నుంచి ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిని 80 మంది విద్యార్థులకు సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు, ఫ్యాకల్టీ సభ్యులు మంగళవారం అభినందించారు.

పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు


అట్టలు, పెన్నులను అందజేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: మంచి చదువే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేస్తుందని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ హైస్కూలులో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి ఆర్.విజయ్‌కుమారి, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎన్.గోవిందరావు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం మెంటార్ నటుకుల మోహన్, సెక్రెటరీ రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు కామేష్, లావేటి లక్ష్మణరావు, పి.రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఎచ్చెర్ల: లావేరు మండలం పెద్దరావుపల్లి పంచాయతీ యాతపేట గ్రామానికి చెందిన ఓ వివాహితపై మంగళవారం నర్సన్నపేట యాతపేటకు చెందిన వేణుగోపాల్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు లావేరు ఎస్సై స్వామినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అంబేడ్కర్ వర్సిటీ వీసీ రజని



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ ఫెస్ట్ వైబ్రెంట్ విస్టా మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అదరహో అనిపించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు వైస్ చాన్సలర్ కె.ఆర్.రజిని బహుమతులు అందజేశారు.

– ఎచ్చెర్ల క్యాంపస్

పరీక్షల్లో సత్తాచాటాలి


పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎచ్చెర్ల: తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలను పరీక్షల్లో రాసి ఉత్తమ మార్కులు సాధించాలని కేశవరావుపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పి.వి.దుర్గాప్రసాదరావు ఆకాంక్షించారు. పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎక్కువ మార్కుల సాధనకు అనుసరించాల్సిన మెలకువలను వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెండ రవిశంకర్, శివరాంప్రసాద్, కృష్ణవేణి, రామ్మోహనరావు, ఆనంద్, రామారావు, శ్రీరాములనాయుడు, కూర్మారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం


పెంట గ్రామంలో బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జి.సిగడాం మండలంలోని పెంట, నాగులవలస, మర్రివలస, గేదెలపేట, నక్కపేట, సీతంపేట గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమన్వయంతో మెలిగి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పేదలకు మేలు జరగుండా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, సర్పంచ్‌లు పున్నాన సోనియా, బత్తుల స్వాతి, గేదెల మల్లిబాబు, విక్రం కోటిబాబు, ఎంపీటీసీ సభ్యులు మక్క శ్రీలత, గేదెల వరలక్ష్మి, నాయకులు పున్నాన అక్కలనాయుడు, బత్తుల వెంకటకృష్ణారావు, బత్తుల చంద్రశేఖర్ దొర, శ్రీనివాసరావు, త్రినాథ్, మానం సత్యారావు, గేదెల నారాయణరావు, లోలుగు సూరిబాబు, బైరెడ్డి విష్ణు, పొగిరి చిన్న అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


డ్రాయింగ్ పోటీల విజేతలతో ప్రిన్సిపాల్ దేవేంద్రరావు, ఉపాధ్యాయులు


విజయవాడలో డ్రాయింగ్ టీచర్ దుర్గారావును సన్మానిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: దుప్పలవలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల విద్యార్థులు చిత్రలేఖనంలో సత్తాచాటారు. విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయం ఈ నెల 2న జాతీయ చిత్రలేఖనం పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో దుప్పలవలస గురుకులం డ్రాయింగ్ టీచర్ జి.దుర్గారావుతో పాటు 126 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 19 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 15 మంది వెండి పతకాలు, 92 మంది విద్యార్థులు మెరిట్ పతకాలు సాధించారు. దుర్గారావును బెస్ట్ ఆర్ట్ టీచర్‌గా ఎంపిక చేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వీరిని మంగళవారం ప్రిన్సిపాల్ దువ్వాడ దేవేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.రాంబాబు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్‌వో లక్ష్మణమూర్తి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో 9 పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసినట్లు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, ఎస్‌డీసీ కొవ్వాడ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి అన్నారు. రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సార్వత్రిక ఎన్నికలు–2024పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 135 పోలింగ్ బూత్‌ను ఆర్ట్స్ రూమ్‌కు బదులుగా సైన్స్ రూమ్‌కు, 173 పోలింగ్ బూత్‌లో పెద కొవ్వాడకు బదులుగా కొవ్వాడ మత్స్యలేశం, 189 పోలింగ్ బూత్‌ను రణస్థలంకు బదులుగా నగరప్పాలెంకు, 212 పోలింగ్ బూత్‌ను కొచ్చెర్లకు బదులుగా కొత్తముక్కాం అని, 241 పోలింగ్ బూత్‌ను ఎచ్చెర్ల ఎంపీపీ స్కూల్‌కు బదులుగా ఎంపీపీ స్కూల్ ఎస్సీ కాలనీ ఎచ్చెర్లగా, 279 పోలింగ్ బూత్ అల్లీంపేటలో ఎంపీయూపీ స్కూల్‌కు బదులుగా ఎంపీపీ స్కూల్‌గా, 307 పోలింగ్ బూత్ ఎంపీపీ స్కూల్ బింగుపేటకు బదులుగా ఎంపీపీ స్కూల్ పొన్నాడగా మార్చినట్లు వివరించారు. 85 ఎళ్ల దాటిన వృద్ధులు కోరుకుంటే ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్‌కు అనుమతిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీటీ హేమసుందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగుభూమి పట్టాల పంపిణీ


పేదలకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: పేదలు సాగు చేసుకుంటున్న భూములకు సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేయడంతో పేద రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం లంకపేట గ్రామానికి చెందిన పలువురు పేదలకు తెప్పలవలస పంచాయతీ సీతారాంపురం రెవెన్యూ పరిధిలోని సాగు భూములకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించడం గత ప్రభుత్వంలో ఎన్నడూ లేదన్నారు. పేదల ఇంట్లో మంచి జరిగిందని నమ్మితేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పే నాయకుడు సీఎం జగన్ మాత్రమేనని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వోలు రామస్వామి, అప్పలనాయుడు, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కిల్లారి రమణ, తెప్పలవలస సర్పంచ్ బొమ్మలాట శ్రీరాములు, రావాడ ఎంపీటీసీ కిల్లారి సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కొయ్యి సోముల రెడ్డి, నాయకులు లంక పాపారావు, కిల్లారి సన్యాసినాయుడు, లంక అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రబీ పంటల సాగుపై అవగాహన


మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం డీడీఏ త్రినాథస్వామి

ఎచ్చెర్ల: పొన్నాడ గ్రామంలో మంగళవారం రబీ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం డీడీఏ కె.త్రినాథస్వామి మాట్లాడుతూ వ్యవసాయ యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.రామచంద్రరావు, వ్యవసాయ శాస్త్రవేత్త జి.చిట్టిబాబు, డివిజన్ ఏడీఏ బి.రజిని, ఏఓ డీఆర్‌సీ వై.సూర్యకుమారి, భానుప్రియ, మండల వ్యవసాయాధికారి వై.సురేష్, నాయకులు నేతింటి నీలం, అల్లు రాజారావు తదితరులు పాల్గొన్నారు.